



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం

24 ఏప్రిల్ 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


### 100 రోజుల్లో

# రిటైర్డ్ బకాయిల క్లియరెన్స్‌కు బ్లూప్రింట్

## 8 వేల కోట్ల చెల్లింపులకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలన్న కేబినెట్

- బాధ్యత మంత్రివర్గ ఉపసంఘానికి.. వచ్చే భేటీలో తుది నిర్ణయం
- మొత్తం బకాయిలు రూ.14,200 కోట్లు: అధికారుల అంచనా
- ప్రజాప్రతినిధుల జీతాల్లో 50% కోతతో నిధుల సమీకరణ ప్రతిపాదన
- 'కాళేశ్వరం'పై సీబీఐ విచారణకు సీఎం, ఉత్తమ్ త్వరలో సమావేశం
- ఘోష్ కమిషన్‌పై తదుపరి అడుగులపై న్యాయ నిపుణులతో చర్చ

### తెలంగాణ రాష్ట్ర పండుగగా వాసవీ మాత జయంతి.. ఉత్తర్వులు జారీ



- వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం
- ఏటా వైశాఖ శుక్ల దశమి నాడు అధికారికంగా ఉత్సవాలు
- ఈ ఏడాది ఏప్రిల్ 26న జయంతి వేడుకలు నిర్వహణ
- అన్ని జిల్లాల్లో వేడుకలు జరపాలని కలెక్టర్లకు ఆదేశాలు
- పర్యాటక, సాంస్కృతిక శాఖను నోడల్ ఏజెన్సీగా నియమించిన సర్కార్




హైదరాబాద్: రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన పదవీ విరమణ బకాయిల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.8 వేల కోట్లకు పైగా ఉన్న ఈ బకాయిలను వచ్చే 100 రోజుల్లో ఎలా చెల్లించాలనే దానిపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన

(మిగతా 2వ పేజీలో)



# ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

- నర్సంపేటలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న శంకర్‌గౌడ్
- 80% కాలిన గాయాలతో హైదరాబాద్‌కు తరలింపు.. పరిస్థితి విషమం
- సమ్మె మధ్య ప్రైవేటు డ్రైవర్ల నియామకంపై ఆగ్రహం
- నల్లగొండలో మరో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం విఫలం
- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా
- ఘటనకు నిరసనగా ఉమ్మడి వరంగల్ బంద్‌కు జేఏసీ పిలుపు

నర్సంపేట/హనుమకొండ/నల్లగొండ: వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో వద్ద ఆందోళనలో ఉన్న కార్మికుల మధ్య విషాద ఘటన చోటుచేసుకుంది. ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్‌గౌడ్ గురువారం మధ్యాహ్నం ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సహచర ఉద్యోగులు వెంటనే మంటలను ఆర్పి ఆస్పత్రికి తరలించినా, 80 శాతానికి పైగా కాలిన గాయాలతో అతని పరిస్థితి విషమంగా మారింది. ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని

(మిగతా 2వ పేజీలో)

### హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తత.. 14 భారత నౌకలు సేఫ్, మరో 14 ఇంకా అక్కడే!

- పర్షియన్ గల్ఫ్‌లో మరో 14 నౌకలు ఉన్నట్టు తెలిపిన విదేశాంగ శాఖ
- ముంద్రా పోర్టుకు వస్తున్న నౌకపై బుధవారం దాడి చేసిన ఇరాన్
- నౌకలపై దాడుల ఘటనపై ఇరాన్‌కు భారత్ తీవ్ర నిరసన
- గత శనివారం రెండు భారత నౌకలపై కాల్పులు జరిపిన ఇరాన్



హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, గత కొన్ని వారాల్లో 14 భారత నౌకలు ఆ ప్రాంతం నుంచి సురక్షితంగా బయటపడ్డాయని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. అయితే, మరో 14 నౌకలు ఇంకా పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని తెలిపింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో

(మిగతా 2వ పేజీలో)



బెంగాల్‌లో ఇవాళ నమోదైన పోలింగ్ శాతమే

### దీనికి నిదర్శనం: ప్రధాని మోదీ

- బెంగాల్‌లో నేడు 152 స్థానాల్లో తొలి దశ పోలింగ్
- రికార్డు స్థాయిలో పోటెత్తిన ఓటర్లు
- మే 4వ తేదీ బెంగాల్ లో మార్పునకు నాది అంటూ మోదీ హర్షం
- టీఎంసీకి వ్యతిరేకంగా మహిళలు, యువత పోరాటం ప్రారంభించారని వ్యాఖ్యలు



# మేలోనే పదవుల పర్వం!

- కేడర్‌కు గౌరవం.. సంస్థాగత బలోపేతానికి వేగం
- మేలో నామినేటెడ్, పార్టీ పదవుల భర్తీ పూర్తి
- ఢిల్లీలో రాహుల్‌తో కీలక భేటీ చేసిన టీపీసీసీ చీఫ్
- సంస్థాగత నిర్మాణం, రాజకీయ పరిస్థితులపై సమీక్ష
- బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రణాళికలు
- హైదరాబాద్‌లో ఏఐసీసీ ఓబీసీ భేటీకి ప్రతిపాదన
- మహిళా రిజర్వేషన్లలో బీసీ కోటా చేర్చాలన్న విజ్ఞప్తి
- కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందన్న స్పష్టం
- బీసీల సాధికారతకు కాంగ్రెస్ కట్టుబాటు

న్యూఢిల్లీ: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవులు, పార్టీ సంస్థాగత నియామకాల ప్రక్రియకు స్పష్టమైన గడువు నిర్ణయమైంది. ఈ మొత్తం ప్రక్రియను వచ్చే మే నెలలోపే పూర్తి చేయాలని నిర్ణయించినట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులు, ప్రభుత్వ పనితీరు, సంస్థాగత బలోపేతం వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష జరిగినట్లు చెప్పారు. పార్టీ అధికారంలోకి రావడంలో కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని మహేశ్‌గౌడ్ స్పష్టం చేశారు. ఆ దిశగా టీపీసీసీ పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా,

(మిగతా 2వ పేజీలో)

### తెలంగాణలోని అన్ని పాఠశాలలకు రేపటి నుంచి 50 రోజులపాటు వేసవి సెలవులు

- సెలవులు ప్రకటిస్తూ తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు
- ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు
- జూన్ 12న తిరిగి ప్రారంభంకానున్న పాఠశాలలు





### తమిళనాడు, బెంగాల్ లో ముగిసిన పోలింగ్...

# రికార్డుస్థాయిలో ఓటింగ్ నమోదు

- సాయంత్రం 5 గంటలకే తమిళనాడులో 82.24%, బెంగాల్‌లో 89.93% ఓటింగ్
- కన్యాకుమారిలో పడవల్లో డ్యామ్ దాటి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న గిరిజనులు
- 2021 ఎన్నికల నాటి పోలింగ్ శాతాన్ని అధిగమించిన రెండు రాష్ట్రాలు
- డీఎంకే కూటమి 200కు పైగా సీట్లు గెలుస్తుందని ఎండీఎంకే నేత వైగో ధీమా



## రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి కి ఘన నివాళులు అర్పించిన శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :

మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్ బడంగ్ పేట్ గ్రామ వాస్తవ్యులు బిజెపి క్లస్టర్ 1 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి దశదినకర్మలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని అందించారు. బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ మోర్చాల నాయకులు నివాళులు అర్పించారు.



## మీర్పేట్ సిఐ శోభన్ ను సన్మానించిన వాంబే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ నూతనంగా సి ఐ గా బాధ్యతలు స్వీకరించిన శోభన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించిన వాంబే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంచి విష్ణు వారి వెంట యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ సంగిపేట్ నరేష్ కుమార్, ఎక్స వార్డు మెంబర్ రేగోటి మనెమ్మ,యూత్ అసోసియేషన్ నాయకులు వి ఎన్ ఆర్ నరేష్, ముఖ్య సలహాదారులు పంగిడి చెరువు వెంకటేష్, కార్యవర్గ సభ్యులు గండికోట శీను, బాలయ్య,కోటి తదితరులుఉన్నారు

## సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కెఎల్ఆర్ జెన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :




మహేశ్వర నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచన్న గారి లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా బాలాపూర్ చౌరాస్తాలో కేక్ కట్ చేసి పేదలకు పండ్ల పంపిణి చేసిన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్లి రెడ్డి మరియు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సి సెల్ అధ్యక్షులు మదరి శ్రీనివాస్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గట్టు వీరన్న ,పన్నాల సురేష్ ,టిట్ల కృష్ణ, గడియం ల కృష్ణ జి నర్సిహ ఎస్ స్వామి కృష్ణ, ఆనంద్ మేత్రి మరియు భవన కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కార్యవర్గశీ నియామకం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 23

రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు, ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి భోగ శ్రావణి ల సూచన మేరకు ఈ రోజు జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ను, కార్యవర్గాన్ని ప్రకటించి వారికి నియామక పాత్రాన్ని అందజేశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా కళ్ళెడ చిన్న ధర్మపురి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా వేముల మౌనిక, ఫ్లోర్ సెక్రెటరీ గా పురె శ్రీధర్, పార్టీ విప్ గా కూనారపు మానస లు ఇట్టి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి నియామక పత్రానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎం రామచంద్ర రావుకి, ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు కి , రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి కి, పట్టణ అధ్యక్షులు కూర్మ మల్లారెడ్డి కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా పట్టణ ప్రధాన కార్యదర్శిలు కునారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, అల్లె నరసయ్య సింగని సతీష్, నాయకులు , తోపరపు సురేష్, సామల్ల సతీష్ , భూత్ అధ్యక్షులు శ్రీ గద్దె సుమన్, అందే శంకర్, దాసరి సంతోష్, మహిళా మోర్చా నాయకులు వాసం రమ, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజలకు అండగా ఉంటా -- ? 2.26 లక్షల ఇంటి టాక్స్ చెల్లించిన సర్పంచ్ వినోద్ రాథోడ్

(వార్త మిర్రర్ -- మహేశ్వరం, ఏప్రిల్ 23):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ తన మాట నిలబెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పడమటి తండా మరియు ఎన్టీఆర్ తండా గ్రామ ప్రజల ఇంటి పన్నులను ఐదు సంవత్సరాల పాటు తానే చెల్లిస్తానని ప్రకటించారు. ఈ క్రమంలో, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన ఇంటి టాక్స్‌గా సుమారు ?2 లక్షల 26 వేల రూపాయలు స్వయంగా చెల్లించారు. పదవిలో ఉన్నంతకాలం గ్రామ ప్రజలకు ఇంటి టాక్స్ నుంచి విముక్తి కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు నాయక్, వార్డు సభ్యులు శ్రీను, బాబు లాల్, సేవ్య, రమేష్ నాయక్, బుజ్జి, లక్ష్మణ్, సురేష్, భాస్కర్, మోహన్, హరిచంద్, శ్రీకాంత్, మధు తదితరులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దివాకర్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# పుల్లెంల గ్రామంలో ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి

### యువత భగీరథ మహర్షిని స్ఫూర్తిగా తీసుకోవాలి - గంట రాములు సాగర్



వార్త మిర్రర్ స్టేట్ బ్యూరోచండూరు మండలం పుల్లెంల గ్రామంలో శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా సగర సంఘం కో ఆప్షన్ మెంబర్ గంట రాములు సాగర్ మాట్లాడుతూ భగీరథ మహర్షి త్యాగం, పట్టుదల, సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ యువత భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రసాల వెంకన్న సాగర్, ఉపాధ్యక్షులు గంట సాయి సాగర్, కార్యదర్శి నిర్లకంటి రాజు సాగర్, సభ్యులు రసాల రమేష్ సాగర్, గంట నవీన్ సాగర్, పెండాల రాజు సాగర్, ఉంగరాల సత్తయ్య సాగర్, నేర్లకంటి శివ సాగర్, నిర్ల కంటి కుమార్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# తార్నాకలో బాహుబలి హెల్మెట్ శిల్పం ఆవిష్కరణ

### ....రోడ్డు భద్రతపై అవగాహనకు సర్వేజన ఫౌండేషన్ వినూత్న కార్యక్రమం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 23 (సాక్ష్యం): రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తార్నాక జంక్షన్ వద్ద బాహుబలి హెల్మెట్ శిల్పాన్ని గురువారం సాయంత్రం ఘనంగా ఆవిష్కరించారు. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ.వి. గురవారెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్, సీఈఓ డాక్టర్ బి. జనార్దన్ రెడ్డి (ఐఏఎస్, పదవీ విరమణ) పాల్గొని శిల్పాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా వెనుక కూర్చునే ప్రయాణికులు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అవగాహన పెంపొందించడంలో సర్వేజన ఫౌండేషన్ తీసుకున్న ఈ వినూత్న చర్య ప్రశంసనీయమని తెలిపారు.సర్వేజన ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ.వి. గురవారెడ్డి, సీఈఓ డాక్టర్ బి. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ (వీశీ=ూ) తాజా నివేదికల ప్రకారం దేశంలో ప్రతి సంవత్సరం 1.72 లక్షలకుపైగా రోడ్డు ప్రమాద మరణాలు నమోదవుతున్నాయని తెలిపారు. అందులో 54 వేలకుపైగా మరణాలు, లక్షకు పైగా గాయాలు హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్లనే జరుగుతున్నాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో 2,200కు పైగా మరణాలు, సుమారు 4,700 గాయాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లనే సంభవిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ప్రతి మూడు రోజులకు ఒక వెనుక కూర్చునే ప్రయాణికుడు హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నాడని, ఇది పరిస్థితి తీవ్రతను స్పష్టం చేస్తోందన్నారు.పోలీసు అధికారులు హెల్మెట్ వినియోగం వల్ల మరణాల ప్రమాదం సుమారు 40 శాతం వరకు, తల గాయాల ప్రమాదం సుమారు 70 శాతం వరకు తగ్గుతుందని వివరించారు. ఇది అత్యంత ప్రభావవంతమైన ప్రాణరక్షక చర్యలలో ఒకటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేజన ఫౌండేషన్ వైస్ చైర్మన్ రాము ఎలమంచిలి, సీఓఓ వి. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఓయూ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, చిలకలగూడ ఇన్స్పెక్టర్ జగన్, లాలగూడ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ తదితరులు, పౌరసంస్థలు, వాలంటీర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. భవిష్యత్తులో రోడ్డు భద్రతా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వ శాఖలు మరియు ఇతర భాగస్వాములతో కలిసి పనిచేయనున్నట్లు సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. "ప్రతి ప్రయాణం -- ప్రతి సారి హెల్మెట్ ధరించండి." అని పేర్కొన్నారు.

# పెహల్గాం అమరవీరులకు ఘన నివాళులు

### ....వారసిగూడలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన మురళీకృష్ణ యూత్ అసోసియేషన్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 23: జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాంలో అమరులైన జవాన్లకు నివాళులర్పిస్తూ మురళీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. వారసిగూడ చౌరస్తా నుండి సీతాఫల్మండి చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు. యువ నాయకుడు మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అమర జవాన్లకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన ఘటనలను స్మరించుకుంటూ పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదుల అరాచక చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, ప్రభు గుప్తా, భాస్కర్ గిరి, అంబల రాజేశ్వరరావు, మేకల కీర్తి హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, కుమారస్వామి, ముఠా గణేష్, సతీష్, వనమాల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.ర్యాలీలో పాల్గొన్న యూత్ అసోసియేషన్ సభ్యులు దేశభక్తి నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ రక్షణలో వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# నూతన వధూ, వరులకు ఆశీర్వాదం

### - చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం ఎల్లగిరి రోడ్ లోని కెఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో



**మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన కొమిరెల్లి బుచ్చిరెడ్డి ప్రధమ పుత్రుడు కొమిరెల్లి గోవర్ధన్ రెడ్డి, శ్రావ్య దంపతుల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీకే మీడియా సీఈవో బద్దుల శ్రీధర్ యాదవ్, బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీకృష్ణ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మునగాల సమరసింహారెడ్డి, మహ మ్మదాబాద్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మునగాల గోవర్ధన్ రెడ్డి లు...**

# సంక్షోభంలో సాఫ్ట్‌వేర్.. ప్రమాదంలో మైక్రోసాఫ్ట్, మెటాకు చెందిన 23,000 మంది ఉద్యోగులు!




టెక్ ప్రపంచంలో అగ్రగామి సంస్థలైన మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్ తీసుకున్న తాజా నిర్ణయాలు వేలాది మంది ఉద్యోగుల భవిష్యత్తును ప్రశ్నార్థకం మారనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూా×) రంగంలో పట్టు సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఉద్యోగుల కొంపముంచుతోంది. ఈ క్రమంలోనే భారీ పెట్టుబడులు, పెరిగిన వ్యయాలు ఈ సంస్థలను కఠిన నిర్ణయాల దిశగా నడిపించాయి.సంక్షోభంలో సాఫ్ట్‌వేర్.. ప్రమాదంలో మైక్రోసాఫ్ట్, మెటాకు చెందిన 23,000 మంది ఉద్యోగులు!టెక్ ప్రపంచంలో అగ్రగామి సంస్థలైన మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్ తీసుకున్న తాజా నిర్ణయాలు వేలాది మంది ఉద్యోగుల భవిష్యత్తును ప్రశ్నార్థకం మారనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూా×) రంగంలో పట్టు సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఉద్యోగుల కొంపముంచుతోంది. ఈ క్రమంలోనే భారీ పెట్టుబడులు, పెరిగిన వ్యయాలు ఈ సంస్థలను కఠిన నిర్ణయాల దిశగా నడిపించాయి. ఖర్చులను తగ్గించుకోవడానికి ఈ రెండు దిగ్గజ సంస్థలు సుమారు 23,000 మంది ఉద్యోగులపై ప్రభావం చూపే ప్రణాళికలను రూపొందించాయి.సోషల్ మీడియా దిగ్గజం మెటా తన అంతర్గత మెమోలో ఈ ప్రకటన చేసింది. సంస్థలోని మొత్తం సిబ్బందిలో 10 శాతం అంటే సుమారు 8,000 మందిని తొలగించనున్నట్లు పేర్కొంది. మే 20 నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రక్రియతో పాటు, సంస్థలోని 6,000 ఖాళీలను కూడా భర్తీ చేయకూడదని నిర్ణయించుకుంది. కంపెనీని మరింత సమర్థవంతంగా, చురుకుగా మార్చే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మెటా స్పష్టం చేసింది. మరోవైపు, మైక్రోసాఫ్ట్ తన అమెరికా ఉద్యోగుల కోసం భారీ స్వచ్ఛంద పదవీ విరమణ (ఎశీశ్రీబఱ్ఖతీఎ దీబఎశీబ్ం) పథకాన్ని ప్రకటించింది. అమెరికాలోని 1.25 లక్షల మంది ఉద్యోగులలో దాదాపు 7 శాతం మంది, అంటే 8,750 మంది ఈ ఆఫర్‌కు అర్హులుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ చరిత్రలోనే ఇది అతిపెద్ద బైఅవుట్ కార్యక్రమంగా నిలవనుంది. ప్రస్తుతం టెక్ రంగం మొత్తం ూా× మంత్రం జపిస్తోంది. మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా కొత్త డేటా సెంటర్ల నిర్మాణంతో పాటు జపాన్, ఆస్ట్రేలియాల్లో బిలియన్ల కొద్దీ పెట్టుబడులు పెడుతోంది. మెటా సైతం ఏఐ భాగస్వామ్యాల కోసం రికార్డు స్థాయి వ్యయం చేస్తోంది. ూా× ద్వారా పెట్టుబడుల భారం తగ్గించుకోవాలని దిగ్గజ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. కృత్రిమ మేధ కోసం చేస్తున్న భారీ ఖర్చులను సమతుల్యం చేయడం కోసం సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాగే తక్కువ మానవ వనరులతో సాంకేతికత ద్వారా ఎక్కువ ఫలితాలను సాధించాలని సాఫ్ట్‌వేర్ సంస్థలు భావిస్తున్నాయి. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సంస్థలను పునర్నిర్మించాలనుకుంటున్నాయి. టెక్ రంగ నిపుణుల విశ్లేషణ ప్రకారం, కంపెనీలు ఇప్పుడు మనుషుల కంటే మెషీన్ లెర్నింగ్, ఏఐ మౌలిక సదుపాయాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, రాబోయే రోజుల్లో టెక్ రంగంలో మరిన్ని ఉద్యోగ కోతలు తప్పవనే ఆందోళన వ్యక్తమవుతోంది.



# ఎవరా గూఢచారి?



కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ఉపశీర్షిక. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ స్పై థ్రిల్లర్ కథాంశమిది. సంయుక్తా మీనన్ కథానాయిక. ఈ చిత్రాన్ని ఈ నెల 29న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఎవరికీ అంతు పట్టని ఓ రహస్యాన్ని ఛేదించే బ్రిటీష్ ఏజెంట్‌గా కల్యాణ్‌రామ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుంది. భారీ యాక్షన్‌తో పాటు థ్రిల్లింగ్ అంశాలతో సాగుతుంది. కల్యాణ్‌రామ్ భిన్న గెటప్స్‌లో కనిపిస్తారు. ఆయన లుక్స్‌కు మంచి స్పందన లభిస్తున్నది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నాం' అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

# విద్యార్థిగా సూర్య

తమిళ అగ్ర హీరో సూర్య ప్రయోగాలకు పెట్టింది పేరు. కమర్షియల్ సినిమాలతో పాటు సామాజిక ఇతివృత్తాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు. ఆకాశం నీ హద్దురా, జై భీమ్ వంటి చిత్రాలు స్ఫూర్తివంతమైన కథాంశాలతో ప్రేక్షకాదరణ పొందాయి. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. వచ్చే వేసవిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో సుధా కొంగర దర్శకత్వంలో తన తదుపరి సినిమాకు సిద్ధమవుతున్నారు సూర్య. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో 'ఆకాశం నీ హద్దురా' వంటి సూపర్‌హిట్ చిత్రమొచ్చిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం 1965లో తమిళనాడులో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు తెలిసింది. హిందీ భాషకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రాజేంద్రన్ అనే వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఈ సినిమాలో సూర్య విద్యార్థి నాయకుడిగా కనిపిస్తారని సమాచారం.



# ఆ డైలాగ్‌తో పడిపోయా!

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను వివాహమాడింది అగ్ర కథానాయిక కియారా అద్వాణీ. 'షేర్షా' చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించారు. అక్కడే ఈ జంట మధ్య ప్రేమ చిగురించింది. అనంతరం వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల 'కాఫీ విత్ కరణ్' షోలో పాల్గొన్న కియారా అద్వాణీ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు లవ్ ప్రపోజ్ చేసిన క్షణాలను గుర్తుచేసుకుంది. ఆమె మాట్లాడుతూ 'సిద్ధార్థ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓసారి రోమ్ టూర్‌కు వెళ్లాను. అక్కడ ఓ రోజు క్యాండిల్ లైట్ డిన్నర్ చేసిన తర్వాత రోమ్ వీధుల్లో సరదాగా నడుచుకుంటూ వెళ్తున్నాం. అప్పుడు ఓ వ్యక్తి మా దగ్గరకు వచ్చి వయోలిన్ ప్లే చేస్తూ పాట వినిపించాడు. వెంటనే సిద్ధార్థ్ మోకాళ్లపై కూర్చొని 'షేర్షా' సినిమాలోని 'ఢిల్లీ కా సీదా సాదా లుండా హూ' (ఢిల్లీకి చెందిన ఓ సాధారణ అబ్బాయిని) అనే డైలాగ్ చెప్పి లవ్ ప్రపోజ్ చేశాడు. ఏదో తెలియని ఆనందంలో వెంటనే ప్రేమకు అంగీకారం తెలియజేశా. మా స్నేహితుడొకరు ఈ సంఘటనను వీడియో తీశారు. నా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది.

# కేరళలో గుంటూరుకారం

మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'గుంటూరు కారం' చిత్రం నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌తో పాటు ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ 'ధమ్ మసాలా' సంగీత ప్రియులను ఆకట్టుకుంది. దీంతో రెండో గీతంపై ఆసక్తినెలకొంది. ఈ పాటను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా తెలిపారు. ఇదిలా వుండగా ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ప్రస్తుతం కేరళలోని సుందరమైన లొకేషన్లలో ఓ రొమాంటిక్ గీతాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఈ షెడ్యూల్ అనంతరం చిత్రబృందం హైదరాబాద్‌లో మరో కీలక షెడ్యూల్‌కు ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ప్రకాష్‌రాజ్, బ్రహ్మానందం, జగపతిబాబు, జయరాం తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల

